డ్రైవర్లతో మాట్లాడుతున్న డీఎస్పీ సంపత్ రావు

రేడియం స్టిక్కర్లు వేసుకోవాలి

భూపాలపల్లి డీఎస్పీ సంపత్‌రావు

భూపాలపల్లి రూరల్, ఏప్రిల్ 12 : ట్రాక్టర్లకు రేడియం స్టిక్కర్లు వేసుకోవాలని భూపాలపల్లి డీఎస్పీ సంపత్‌రావు సూచించారు. శుక్రవారం సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో భూపాలపల్లి మండలంలోని కమలాపూర్ క్రాస్ వద్ద ఆయన వాహనాల తనిఖీలు చేపట్టారు. ప్రయాణికుల బ్యాగులతో పాటు లారీలు, వ్యాన్లు, ట్రాక్టర్లను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, రూల్స్ అతిక్రమిస్తే జరిమానాలు విధిస్తామన్నారు. డ్రైవర్లు వాహనాలను అతివేగంగా నడుపుతూ ప్రమాదాలు కొనితెచ్చుకోవద్దని, ఇతరులకు ఇబ్బంది కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో భూపాలపల్లి సీఐ నరేశ్‌కుమార్, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

మహదేవపూర్ : రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని ఎస్సై ప్రసాద్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ట్రాక్టర్, డీసీఎం వ్యాన్ డ్రైవర్లకు అవగాహన కల్పించారు. వాహనాలకు రేడియం స్టిక్కర్లను అతికించారు. ప్రతి వాహనానికి నంబర్ ప్లేట్ ఉండాలన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో పోలీసులు, డ్రైవర్లు పాల్గొన్నారు.

అ'పూర్వ' సమ్మేళనం

మాట్లాడుతున్న కరస్పాండెంట్ పిచ్చిరెడ్డి

ములుగురూరల్, ఏప్రిల్ 12 : ములుగు జిల్లా కేంద్రంలోని మహర్షి కాలేజీ ఆవరణలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరిగింది. 2002-04 విద్యా సంవత్సరంలో ఆర్‌టి. జూనియర్ కళాశాలలో సీఈసీ పూర్తి చేసిన విద్యార్థులు ఒక్కచోటికి చేరారు. కళాశాలలో చదివినప్పటి గత స్మృతులను నెమరేసుకుని ఆనందంగా గడిపారు. ఈ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా హాజరైన కరస్పాండెంట్ పిచ్చిరెడ్డి మాట్లాడుతూ కష్ట, నష్టాలను స్నేహితులతో పంచుకున్నప్పుడే భారం తగ్గుతుందన్నారు. సమ్మేళనంలో అధ్యాపకులు సుధాకర్, జాకబ్, రవిశాస్త్రి, మనోహర్, విద్యార్థులు పాల్గొన్నారు.

రెక్కల కష్టం.. దళారులపాలు

- ఏజెన్సీలో పచ్చి ధాన్యంతో పేరు కొనుగోళ్లు
- ధరల్లో దగా.. తూకంలో మోసం
- చోద్యం చూస్తున్న అధికారులు

జగన్నాథపురం గ్రామ శివారులో పడికట్టుతో ధాన్యం బస్తాలు తూకం వేస్తున్న హమాలీలు

వాజేడు, ఏప్రిల్ 12: అన్నదాతలు ఆరుగాలం కష్టపడి పండించిన పంట దళారులపాలవుతున్నది. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ఇప్పుడే ధాన్యం కొనరని రైతులను మభ్యపెడుతూ పొలాల వద్దే వడ్లు కొంటున్నారు. మార్కెట్ ధరకంటే తక్కువ చెల్లిస్తూ దోచుకుంటున్నారు. ఏజెన్సీలోని వాజేడు, వెంకటాపురం మండలాల్లో స్థానిక వ్యాపారులతో కలిసి కొందరు ఆంధ్రాప్రాంతానికి చెందిన వ్యక్తులు దళారుల అవతారమెత్తారు. అనుమతులు లేకుండానే రైతుల పేర వే బిల్లులు తెప్పించుకొని తక్కువధరకు వడ్లు కొని వరంగల్, ఖమ్మం, నేలకొండపల్లి, హజూర్‌నగర్, కోదాడ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మండపేట, తాడేపల్లిగూడెం, తదితర ప్రాంతాలకు లారీలో తరలించి పెద్దెతున సొమ్ము చేసుకుంటున్నారు.

పడికట్టుతో మోసం

ధాన్యం తూకంలో దళారులు పడికట్టుతో రైతులను మోసం చేస్తున్నారు. వ్యాపారులు పాత కాటాలతో తూకాలు వేయడంతో పాటు కొన్నిచోట్ల ధాన్యం బస్తాలతో పడికట్టు కడుతూ ఒక్కొక్క రైతు దగ్గర నుంచి 75 కిలోలకు బదులు 77 కిలోలు వేస్తూ తూకంలో మోసం చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇంత జరుగుతున్నా సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోకపోవడంతో వ్యాపారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఇకనైనా సంబంధిత శాఖ అధికారులు పట్టించుకొని అనుమతిలేకుండా ధాన్యం వ్యాపారం చేస్తున్న వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. ప్రభుత్వం ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాకు రూ. 2,203, కామన్ రకానికి రూ. 2,183 గిట్టుబాటు ధర కల్పిస్తున్నది. అయితే కొందరు దళారులు తమ ఇష్టారాజ్యంగా ధరలను డిసైడ్ చేసి క్వింటాకు రూ. 1,600, 75 కేజీల బస్తాకు రూ. 1,200 చెల్లిస్తూ అన్నదాతలను నిండా ముంచుతున్నారు. పచ్చి ధాన్యం ఆరిపోతుందని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల వద్ద ఇప్పుడే ధాన్యం కొనరని మభ్యపెడుతూ నేరుగా పొలాల వద్దే కాంటాలు వేస్తున్నారు. చేసేదేమీ లేక రైతులు సైతం వారు చెప్పిన ధరలకు ధాన్యం అమ్మి నష్టపోతున్నారు.

పెట్టుబడి పేరుతో కొనుగోళ్లు..

పంటలకు ముందస్తు పెట్టుబడి పేరుతో కొందరు వ్యాపారులు ఎరువులు, పురుగు మందులు ఇచ్చి అధిక వడ్డీలు వేసి రైతులను దోపిడీ చేస్తున్నారు. అంతేకాకుండా తమకే ధాన్యం విక్రయించాలని ఒప్పందం చేసుకొని అప్పులు ఇచ్చారు. పంట చేతికి వచ్చిన తర్వాత చేసేదేమీలేక వారు చెప్పిన ధరలకే ధాన్యం అమ్మాల్సిన పరిస్థితి ఎదురవుతున్నది

మాట్లాడుతున్న ఎంఎస్పీ జాతీయ నేత సూరన్న

మాదిగలకు అన్యాయం చేసిన కడియం

ఎంఎస్పీ జాతీయ నేత సూరన్న

భూపాలపల్లి రూరల్, ఏప్రిల్ 12 : స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాదిగలకు అన్యాయం చేశారని ఎంఎస్పీ జాతీయ నేత, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి వేల్పుల సూరన్న ఆరోపించారు. శుక్రవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శ్రీహరికి నైతిక విలువలు లేవని, తన కుటుంబం కోసం ఎన్ని పార్టీలైనా మారుతారన్నారు. బీఆర్ఎస్ నుంచి తన కూతురుకు టికెట్ ఇప్పించుకొని పసునూరి దయాకర్‌కు, కాంగ్రెస్‌లో చేరి దొమ్మటి సాంబయ్యకు అన్యాయం చేశారని దుయ్యబట్టారు. ఈ నెల 15న పరకాలలో నిర్వహించనున్న వరంగల్ పార్లమెంట్ స్థాయి కార్యకర్తల సదస్సుకు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని సూరన్న పిలుపునిచ్చారు. సమావేశంలో ఎంఎస్పీ జిల్లా ఇన్‌చార్జి గాజుల భిక్షపతి, హనుమకొండ జిల్లా ఇన్‌చార్జి ఏ చంద్రమౌళి, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు డీ రాజేందర్, నాయకులు బాబు, శ్రీనివాస్, గణేశ్, భద్రయ్య, రాజు పాల్గొన్నారు.

మానసికోల్లాసానికి క్రీడలు దోహదం

చిట్యాల, ఏప్రిల్ 12 : మానసికోల్లాసానికి క్రీడలు దోహదపడతాయని చిట్యాల సీఐ మల్లేశ్‌యాదవ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార మైదానంలో సీసీపీఎల్ (చిట్యాల క్రికెట్ ప్రీమియర్ లీగ్) అధ్యక్షుడు చింతల మహేందర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు. అనంతరం సీఐ మాట్లాడుతూ విద్యార్థులు, యువతరం టెక్నాలజీ వైపు దూసుకెళ్తున్న తరుణంలో క్రీడలపై ఆసక్తిని పెంపొందించేలా పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రపంచంతో పోటీ పడుతూనే ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సినవసరం ఉందన్నారు. గెలుపోటములు సహజమని, క్రీడాకారులుగా సాధించిన ప్రతి విజయం ఇతరులకు ఆదర్శంగా నిలవాలన్నారు. కార్యక్రమంలో సీసీపీఎల్ కార్యదర్శి పిట్టల అనిల్, వేల్పుల రాజ్‌కుమార్, గడ్డం సాయినితిన్, ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు కొత్తపెల్లి రామ్, సీనియర్ క్రీడాకారులు కట్కూరి నరేందర్, తౌటం నవీన్, నేపాలి రాకేశ్, లవన్‌బాబు, రాజేశ్ పాల్గొన్నారు.

బస్సు సౌకర్యం కల్పించాలి

ఏటూరునాగారం, ఏప్రిల్ 12 : మండలకేంద్రం నుంచి మణుగూరు, భద్రాచలం, కొత్తగూడెం వైపు బస్సు సర్వీసులు పెంచాలని ప్రయాణికులు కోరుతున్నారు. ఉదయం 5 నుంచి 8.30 గంటల వరకు, మధ్యాహ్నం ఒంటిగంట నుంచి 5 గంటల వరకు ఈ రూట్‌లో బస్సులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించాల్సి వస్తున్నది. ఏటూరునాగారంలో నైట్ హాల్ట్ సర్వీసు నిలిపి తెల్లవారు జామునే భద్రాచలం వైపు బస్సులు నడపాలని ఆర్టీసీ ఉన్నతాధికారులను ప్రయాణికులు వేడుకుంటున్నారు. ఇదిలా ఉండగా రాత్రి 7.40 గంటల తర్వాత హనుమకొండ వైపు వెళ్లడానికి హైదరాబాద్ వెళ్లే సూపర్ లగ్జరీ బస్సులు ఉంటాయి. ఈ బస్సుల్లో సీట్లన్నీ ఆన్‌లైన్‌లో రిజర్వేషన్ చేసుకుంటారు. ఇక ఇతర ప్రయాణికులు నిలబడి ప్రయాణించాల్సి వస్తున్నది. ఉదయం నుంచి రాత్రి 7.40 వరకు బస్సులు బాగానే ఉన్నప్పటికీ ఆ తర్వాత ప్రయాణం చేసేందుకు పాట్లు పడాల్సిందే.

కాంగ్రెస్ నాయకుల దృష్టికి కరెంటు సమస్యలు

ఏటూరునాగారం, ఏప్రిల్ 12 : మండలంలోని శివ్వాపూర్‌లో చిన్న ట్రాన్స్‌ఫార్మర్లతో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతున్నదని విద్యుత్ అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదంటూ కాంగ్రెస్ నాయకులకు గ్రామస్తులు విన్నవించారు. శుక్రవారం కాంగ్రెస్ మండల కమిటీ అధ్యక్షుడు చిటమట రఘు, నాయకులు ఖలీల్, గౌస్ తదితరులు సందర్శించారు. కాగా, చిన్న ట్రాన్స్‌ఫార్మర్ మార్చాలని తాము కోరుతున్నప్పటికీ పట్టించుకోవడం లేదని గ్రామస్తులు వారికి వివరించారు. కాగా, ఇదే గ్రామంలో కొన్ని ఇండ్ల వరకు కరెంట్ పోల్స్ లేక ఇబ్బందులు పడుతున్నట్లు వారు గుర్తించారు. డీఈ కి ఫోన్ చేసి కరెంటు సమస్యలు పరిష్కరించాలని కోరినట్లు రఘు తెలిపారు.

వన్యప్రాణుల సంరక్షణకు చర్యలు

నీటిని నింపుతున్న అటవీ అధికారులు

పలిమెల, ఏప్రిల్ 12 : పలిమెల పరిధిలోని అటవీ ప్రాంతంలో వన్యప్రాణుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు రేంజ్ అధికారి వెంకటేశ్వర్‌రావు తెలిపారు. శుక్రవారం వన్యప్రాణులు సంచరించే ప్రాంతాలను గుర్తించి వాటి దాహం తీర్చేందుకు నీటి కుంటలు, చెక్‌డ్యాంలు, సాసర్ పిట్స్‌లో గ్రామ పంచాయతీ ట్రాక్టర్ల సహాయంతో నీటిని నింపినట్లు తెలిపారు. అలాగే ఎండిన వాగుల్లో చెలిమెలు తీసినట్లు తెలిపారు. వేసవిలో వన్యప్రాణులకు నీటి ఇబ్బందులు రాకుండా ప్రత్యేక బృందాలతో తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో సెక్షన్ ఆఫీసర్లు, బీట్ ఆఫీసర్లు, బేస్ క్యాంపు సిబ్బంది పాల్గొన్నారు.

పెద్దంపేట క్వారీ పనులను అడ్డుకున్న గ్రామస్తులు

క్వారీ పనులను అడ్డుకుంటున్న గ్రామస్తులు

మహదేవపూర్, ఏప్రిల్ 12 : మండలంలోని పెద్దంపేట క్వారీ పనులను శుక్రవారం గ్రామస్తులు అడ్డుకున్నారు. ఈ క్వారీలో మనుషుల ద్వారా తవ్వకాలు జరపాల్సి ఉండగా అందుకు విరుద్ధంగా నిర్వాహకులు రాత్రీ పగలు తేడా లేకుండా ఇసుకను యంత్రాల సాయంతో గోదావరి ఒడ్డున డంపు చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. తమకు క్వారీలో ఉపాధి కల్పించాలని నిర్వాహకులను వేడుకున్నా వారు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న క్వారీ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

జిల్లా సదస్సులో అభివాదం చేస్తున్న వామపక్షాల నాయకులు

అవినీతి పరులకు అడ్డాగా బీజేపీ

- అవినీతిపరులంతా ఆ పార్టీలోనే ఉన్నారు
- వచ్చే ఎన్నికల్లో చిత్తు చిత్తుగా ఓడించాలి
- వామపక్ష పార్టీల నాయకులు శ్రీనివాసరావు, వెంకటేశ్, ఉపేందర్‌రెడ్డి, మల్లేశ్, మధు

కృష్ణ కాలనీ, ఏప్రిల్ 12 : అవినీతిపరులకు అడ్డాగా బీజేపీ మారిందని వామపక్ష పార్టీల నాయకులు శ్రీనివాసరావు, వెంకటేశ్, మల్లేశ్, ఉపేందర్ రెడ్డి, మధు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో వామపక్ష పార్టీల నాయకుల జిల్లా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో మతోన్మాద బీజేపీని వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు చిత్తు చిత్తుగా ఓడించాలన్నారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన పదేళ్లలో బీజేపీ ప్రజాస్వామ్యాన్ని పక్కనపెట్టి నియంతృత్వ విధానాన్ని అవలంబిస్తున్నదన్నారు. దేశంలో పూర్తిగా లౌకికవాదాన్ని తీసివేసే ధోరణిలో బీజేపీ పాలన ఉందని, మూడోసారి అధికారంలోకి తీసుకువస్తే దేశం మరింత ప్రమాదంలో చిక్కుకుంటుందన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలోని అవినీతిపరులందరినీ అక్కున చేర్చుకుందన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ సంపన్న వర్గాలకు అనుకూలంగా పాలిస్తున్నదన్నారు. మోదీ పాలనలో ఇప్పటివరకు 1.30 లక్షల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. సదస్సులో సీపీఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్, సీపీఎం జిల్లా కార్యదర్శి బందు సాయిలు, నాయకులు సమ్మిరెడ్డి, సద్గు ప్రవీణ్‌కుమార్, కొరిమి సుగుణ, కంపేట రాజయ్య, వెలిశెట్టి రాజయ్య, పాలం రాజేందర్, శ్రీకాంత్, దేవేందర్, చెన్నూరు రమేశ్, ఆత్కూరి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

వామపక్షాల సదస్సును జయప్రదం చేయాలి

ములుగురూరల్, ఏప్రిల్12 : మోదీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 16న ములుగు జిల్లా కేంద్రంలో నిర్వహించే వామపక్షాల సదస్సును జయవంతం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకట్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం ములుగులో వామపక్ష పార్టీల ముఖ్య కార్యకర్తల సమావేశం జరగగా ఆయన పాల్గొని మాట్లాడారు. నరేంద్రమోదీ అధికారంలోకి వచ్చి పదేండ్లు గడుస్తున్నా రైతాంగ సమస్యలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ రైతు వ్యతిరేక చట్టాలను అమలు పర్చేవిధానాన్ని అవలంభిస్తున్నాడని అన్నారు. రాబోయే ఎన్నికల్లో మతమే ప్రధాన ఎజెండాగా బీజేపీ ముందుకు వెళ్తుందని అన్నారు. ఈ సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి గఫూర్‌పాషా, వామపక్ష పార్టీల నాయకులు కొర్ర రాజు, ముత్యాల రాజు, నర్సింహ పాల్గొన్నారు.

పట్టుకున్న బియ్యం, నిందితులతో పోలీసులు

25 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత

కాళేశ్వరం, ఏప్రిల్ 12 : మహదేవపూర్ మండలం గ్రావిటీ కెనాల్, అన్నారం బరాజ్ సమీపంలో రేషన్ బియ్యం తరలిస్తున్న వాహనాన్ని పట్టుకున్నట్లు కాళేశ్వరం ఎస్సై భవానిసేన్ తెలిపారు. శుక్రవారం తెల్లవారు జామున తనిఖీలు నిర్వహిస్తుండగా బొలెరో వాహనంలో అక్రమంగా తరలిస్తున్న 25 క్వింటాళ్ల రేషన్ బియ్యం గుర్తించినట్లు తెలిపారు. వాహనాన్ని స్వాధీనం చేసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించిన అనంతరం రెవెన్యూ అధికారులతో పంచనామా నిర్వహించి చెన్నూరుకు చెందిన రమేశ్, రాజిరెడ్డిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

మేకలను ఎత్తుకెళ్లిన దొంగలు

ములుగురూరల్, ఏప్రిల్ 12 : ఇంటి వద్ద కొట్టంలో ఉన్న మేకలను దొంగలు ఎత్తుకెళ్లిన సంఘటన ములుగు మండలం శ్రీనగర్ గ్రామంలో జరిగింది. బాధితుడు బానోత్ మాన్లి కథనం ప్రకారం.. ఈ నెల 10న తొమ్మిది మేకలను మేతకు తోలుకెళ్లి రాత్రి ఇంటి వద్ద కొట్టంలో తోలినట్లు చెప్పారు. ఇంట్లో నిద్రించి ఉదయం లేచి చూసేసరికి మేకలు కనిపించ లేదని తెలిపారు. చుట్టు పక్కల గ్రామాల్లో వెతికినా ఆచూకీ లభించలేదన్నారు. వాటి విలువ రూ.1.50 లక్షలు ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ విషయమై ములుగు పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం ఫిర్యాదు చేసినట్లు బాధితుడు వివరించాడు.

బోల్తాపడిన లారీని బయటికి తీస్తున్న జేసీబీలు

ఇసుక లారీ బోల్తా.. తప్పిన ప్రమాదం

తాడ్వాయి, ఏప్రిల్ 12 : మండలకేంద్రంలో ఇసుక లారీ బీభత్సం సృష్టించింది. సుమారు అరకిలోమీటర్ మేర డివైడర్‌ను ఢీకొట్టుకుంటూ ఊరి చివర గుంతలో బోల్తా పడింది. హైదరాబాద్‌కు చెందిన ఇసుక లారీ వాజేడు మండలంలోని క్వారీలో ఇసుక లోడ్ చేసుకుని తిరిగి బయలుదేరింది. రాత్రి 10గంటల సమయంలో డ్రైవర్ మద్యం మత్తులో లారీని అతివేగంగా నడుపుతుండటంతో మండలకేంద్రంలో అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టి అరకిలోమీటర్ మేర వెళ్లి బోల్తా పడింది. గమనించిన స్థానికులు లారీ వద్దకు వెళ్లి చూడగా డ్రైవర్ మద్యం మత్తులో ఉండటంతో దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. ఆ సమయంలో రోడ్డుపై జనసంచారం లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఇసుక లారీల డైవర్లు అజాగ్రత్తగా, మద్యం సేవించి నడుపుతున్నారని, పోలీసులు తనిఖీలు చేసి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ములుగురూరల్, ఏప్రిల్ 12 : నేడు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ సాయికృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ములుగు, పత్తిపల్లి, కాసింపేటపేట సబ్‌స్టేషన్ల పరిధిలోని గ్రామాల్లో 33కేవీ లైన్, సబ్ స్టేషన్ల మరమ్మతు పనులు జరుగనున్నందున ఉదయం 8 నుంచి 11గంటల వరకు సరఫరా నిలిచిపోతుందన్నారు. అలాగే ములుగు సబ్‌స్టేషన్ పరిధిలోని ములుగు-1ఫీడర్‌లోని శ్రీనివాస, ప్రగతి, వీవర్స్ కాలనీలు, పత్తిపల్లి రోడ్, లారీ ఆఫీస్, స్తూపం ఏరియాల్లో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు. వినియోగదారులు తమకు సహకరించాలని ఆయన కోరారు.

రెండు ఇసుక లారీలు, ఎక్స్‌కవేటర్ పట్టివేత

ఆరుగురిపై కేసు నమోదు

పట్టుకున్న ఇసుక లారీలు, నిందితులతో పోలీసులు

టేకుమట్ల, ఏప్రిల్ 12 : మండలంలోని బూర్నపల్లి మానేరు వాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు లారీలు, ఒక జేసీబీని పట్టుకుని స్టేషన్‌కి తరలించి ఆరుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ప్రసాద్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం గురువారం అర్ధరాత్రి హెడ్ కానిస్టేబుల్ రమేశ్, మహేందర్, రాజేందర్ పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా బూర్నపల్లి మానేరు వాగులో లారీల్లో ఇసుక లోడ్ చేస్తున్నారనే సమాచారం మేరకు అక్కడికి వెళ్లగా డ్రైవర్లు పారిపోయారు. అప్రమత్తమైన పోలీసులు వారిని వెంబడించి పట్టుకున్నారు. నల్లగొండ జిల్లా కట్టంగూర్ మండలానికి చెందిన రాచకొండ సతీశ్, యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండలం లింగవారిగూడేనికి చెందిన కత్తుల నరసింహులు, ములుగు జిల్లా ఏటూరునాగారానికి చెందిన ఎస్‌కే ఇమ్రాన్‌ను లారీ డ్రైవర్లుగా గుర్తించారు. టేకుమట్ల మండలం బూర్నపల్లికి చెంద న రేణుకుంట్ల సుమన్, జమ్మికుంటకు చెందిన సదానందం, అదే మండలం నాగారానికి చెందిన జేసీబీ ఓనర్ కం డ్రైవర్ కే సాయిరాం అర్ధరాత్రి వేళ ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతుండడంతో ఆరుగురిపై కేసు నమోదు చేశామని, రేణుకుంట్ల సుమన్, సదానందం, సాయిరాం పరారీలో ఉన్నట్లు ఎస్సై తెలిపారు.

తాగునీటి సరఫరా పునరుద్ధరణకు చర్యలు

ఇబ్రహీంపల్లిని సందర్శించిన అధికారులు

ప్రజలతో మాట్లాడుతున్న మిషన్ భగీరథ అధికారులు

కాటారం, ఏప్రిల్ 12 : మండలంలోని ఇబ్రహీంపల్లి ఎస్సీ కాలనీని శుక్రవారం మిషన్ భగీరథ అధికారులు సందర్శించారు. పది రోజుల నుంచి తాగునీటి సరఫరా నిలిచిపోవడంతో కాలనీ మహిళలు గురువారం ఖాళీ బిందెలతో గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న మిషన్ భగీరథ డీఈఈ రమేశ్, ఏఈలు గ్రామానికి వచ్చారు. గ్రామంలో కొందరు ఫ్లో కంట్రోల్ వాల్వ్స్ తొలగించడం వల్ల ఎస్సీ కాలనీలోని 40 కుటుంబాలకు తాగునీటి సరఫరా సక్రమంగా జరగడం లేదని గుర్తించారు. తొలగించిన కంట్రోల్ వాల్వ్స్ వెంటనే బిగించాలని సూచించారు. పైపులైన్లు ధ్వంసం చేయడం, వాల్వ్స్ తొలగించడం లాంటి చర్యలకు పాల్పడినా, మోటార్లు ఏర్పాటు చేసినా చర్యలు తప్పవని హెచ్చరించారు. వారి వెంట ప్రత్యేక అధికారి, ఏఈ రాజశేఖర్, నాయకులు దబ్బెట రాజేశ్ తదితరులున్నారు.

కాలిపోతున్న మల్లంపల్లి అటవీ ప్రాంతం

మల్లంపల్లి అటవీ ప్రాంతంలో మంటలు

భూపాలపల్లి రూరల్, ఏప్రిల్ 12 : భూపాలపల్లి పట్టణానికి సమీపంలోని మల్లంపల్లి అటవీ ప్రాంతంలో శుక్రవారం ఎరగడి పడి పచ్చని చెట్లు, అటవీ ఉత్పత్తులు కాలి బూడిదవుతున్నాయి. భూపాలపల్లి ఫారెస్ట్ అధికారులు సాయంత్రం వరకు కూడా నిప్పంటుకున్న ప్రాంతాలకు చేరుకోకపోవడంతో మల్లంపల్లి గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏటా ఎండాకాలంలో అడవులు తగలబడకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన ఫారెస్ట్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఈలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. అడవుల అభివృద్ధికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుంటే సంబంధిత అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని విమర్శిస్తున్నారు. మంటలు తట్టుకోలేక అడవుల్లో నివసిస్తున్న జంతువులు గ్రామంలోకి వస్తున్నాయని, ఫారెస్ట్ అధికారులు వెంటనే స్పందించి మంటలను ఆర్పివేయాలని ప్రజలు కోరుతున్నారు.

త్రీడీ చిత్రాల ప్రదర్శన

గణపురం, ఏప్రిల్ 12 : మండల కేంద్రంలోని శ్రీనారాయణ హై స్కూల్‌లో అంతరిక్షం, సముద్ర ప్రపంచానికి సంబంధించిన 3డీ చిత్రాలను శుక్రవారం విద్యార్థులకు ప్రదర్శించారు. ప్రస్తుత విద్యావ్యవస్థకు సాంకేతికత ఎంతగా తోడ్పడుతుందో తెలుసుకున్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఆధునిక పరిజ్ఞానంతో విద్యను అందించినందుకు తల్లిదండ్రులు యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. డైరెక్టర్ ఎన్ రవి, కరస్పాండెంట్ భానుచందర్, ప్రిన్సిపాల్ ప్రవంతి పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

ఆదిత్య శ్రీ రియాల్టర్స్ & డెవలపర్స్

★మీకు సంబంధించిన ఖాళీ స్థలాలను గానీ, ఇళ్ళ స్థలాలను గానీ, వ్యవసాయ స్థలాలను గానీ మాకు డెవలప్‌మెంట్‌కి ఇవ్వండి మీరు ఆశించినంత పొందండి సంప్ర: 9394326111, 7981174745. NTW-00

PLOT FOR SALE

★HMDA Approved Affordable Plots for Sale Near AIIMS, Bibi Nagar, 160 to 200 Sq.yds. Contact: 6300623310, 6302061711. NT-721

FLAT FOR SALE

★Ready to move: 3BHK Flats for Sale, 1900 Sft. @ Medipally Near Warangal Highway. Contact: 6300623310, 6302061711. NT-719

WANTED

jobs Apply Now!

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899. NT-311823

కావలెను

★కంప్యూటర్ ఆపరేటర్ Tally అనుభవం కలిగిన వారు కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. మహతి ఎంటర్‌ప్రైజెస్, హన్మకొండ. సెల్: 9866809881. NTW-00

FINANCIAL SERVICES

★రుణాలు, వ్యక్తిగత, వ్యవసాయ, వ్యాపార రుణం, అతి తక్కువ వడ్డీ రేటుతో, సిబిల్ అవసరం లేదు! NPA కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. ఏజెంట్స్ కావలెను. నొవా ఫైనాన్స్. ఫోన్: 7696660523. NT-311979

CHANGE OF NAME

★I, PINGILI JAGAN NMOHAN REDDY R/o.2-7-56/B2, Suchi Residency, Excise Cly, Subedari, Hanamkonda, Warangal Urban, TS-506001, Changed My Name As Pingili Jaganmohan Reddy S/o. PINGILI VENKAT REDDY NT-311983

★I, Pingili